సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
శుక్రవారం 12 జూలై 2024
పేజీలు : 10




అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలియజే సిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి. తనపై నమ్మకం ఉంచి ఇచ్చిన పదవికి పూర్తిగా న్యాయం చేస్తానని ఈ సందర్భంగా నరసింహారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూలై 11) :

### అమ్మ ఆదర్శ పాఠశాలల్లో...

# సౌకర్యాలపై కలెక్టర్ ఆరా

**ఇబ్రహీంపట్నంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ శశాంక**



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూలై 11) : ఇబ్రహీంపట్నం గ్రామంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలను గురువారం నాడు జిల్లా కలెక్టర్ శశాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు. అదేవిధంగా పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అమ్మ ఆదర్శ కమిటీలు పని చేయాలని సూచించారు. ఇప్పటికే పాఠశాలల్లో యూనిఫార్మ్స్, పుస్తకాలు అందజేత పూర్తయిందని, పాఠశాలల్లో ఇంకా ఏవైనా వసతులు కావాలన్నా వెంటనే పూర్తి చేయాలని, అందుకు సంబంధించిన బడ్జెట్‌ను విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం పాఠశాలోని తరగతి గదులను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి అని, చదువుతోనే సమాజంలో గౌరవమని తెలిపారు. చదువును కష్టంతో కాక ఇష్టంగా చదవాలన్నారు. అదే తరుణంలో చదివిన పూర్వ విద్యార్థులు ఇదే పాఠశాల నుండి ఐఐటీ, ట్రిబుల్ ఐటీ విభాగంలో పై చదువుల కోసం వెళ్ళారన్నారు. విద్యార్థులను బోధన, భోజనం, తదితర వసతులపై అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఇబ్రహీంపట్నం యంపిడిఓ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన లో వచ్చిన ధరఖాస్తులను, వాటిపై జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. తనిఖీలో బాగంగా యంపిడిఓ కార్యాలయంలో ధరఖాస్తుల ఆన్ లైన్ డేటా విభాగంలో కంప్యూటర్ ఆపరేటర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గృహ జోతి, మహాలక్ష్మి పథకం కింద వచ్చే దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ తనిఖీలో బాగంగా డిఇఓ సుసిందర్ రావు, తహసీల్దార్ సునీత, ఎంపీడీవో, స్కూల్ హెడ్ మాస్టర్ వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

## వికారాబాద్ జిల్లా వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యం రూ.7,528.45 కోట్లు

★ వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూలై11)ఃజిల్లా వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యం రూ. 7,528.45 కోట్లుగా నిర్దేశించామని, బ్యాంకర్లు తమ లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.గురువారం కలెక్టర్ చాంబర్ లో బ్యాంకర్లతో రుణాల లక్ష్య సాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ...2024 -25 సంవత్సరానికి గాను రూ. 7,528.45 కోట్లు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని బ్యాంకర్లకు ఆదేశించారు. పంట ఋణం క్రింద రూ. 3,434.23 కోట్లు, ఇతర వ్యవసాయ రంగానికి రూ.725.51 కోట్లు ,అనుబంధ, చిన్న, మధ్య తరహ పరిశ్రమలకు రూ.565.05 కోట్లు , విద్యా, గృహ నిర్మాణం, ఇతర రంగాలకు రూ.2,803.66 కోట్లు రుణ లక్ష్యంగా నిర్దేశించామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వరి పంట రుణ పరిమితి ఎకరాకు రూ. 45 వేలు, పత్తి పంటకు రూ 46 వేలు, కందులు ఎకరాకు రూ. 24 వేలు గా నిర్దేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం వార్షిక ప్రణాళిక బుక్ ను విడుదల చేశారు. ఈ సమావేశంలో ఇంచార్జి అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ యాదగిరి, నాబార్డు డిడి అఖీల్, ఆర్బిఐ ఎల్డిఓ గోమతి తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ రైస్‌ను అక్రమంగా తరలిస్తున్న, గుట్కా వ్యాపారులపైన టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు....

★ వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూలై11)ఃనమ్మదగిన సమాచారం మేరకు గురువారం జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 7.5 లక్షల విలువైన ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. అదేవిధంగా నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా పిడిఎస్ రైస్ ను తరలిస్తున్న వ్యాపారులపైన అధికారులు దాడి చేసి 14.4 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకొని ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. గుట్కా వ్యాపారాల పైన తాండూర్ పోలీస్ స్టేషన్ లో, అక్రమంగా పిడిఎస్ రైస్ తరలిస్తున్న వారిపైన నవాబు పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి తెలిపారు.జిల్లాలో ఎవరైనా పిడిఎస్ రైస్ ను అక్రమంగా తరలించిన, పిడిఎస్ రైస్ తో వ్యాపారం చేసిన, ప్రభుత్వ నిషేధిత గుట్కా వ్యాపారం చేసిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన టాస్క్ ఫోర్స్ అధికారులతో దాడులు చేసి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# 150 కోట్ల విలువైన భూమి కబ్జా..!

▶▶ ఎన్కేపల్లి భూముల కుంభకోణంపై చర్యలు తీసుకోండి ▶▶ జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎన్కేపల్లి గ్రామస్తులు



వికారాబాద్ మేజర్‌న్యూస్ (జులై 11)ః వికారాబాద్ జిల్లా పూడూరు మండలం ఎన్కేపల్లి గ్రామంలో భారీ ఎత్తున భూ కుంభకోణం జరిగిందని, దానిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని మళ్లీ తిరిగి రైతులకు అప్పగించాలని ఎంకేపల్లి గ్రామ రైతులు తెలిపారు. గురువారం ఎన్కేపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు కలెక్టర్ కార్యాలయంలో భూ కుంభకోణం పై వినతిపత్రంతో పిర్యాదు చేసారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ...ఎన్కేపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 99, 101 లలో రూ.150 కోట్ల మేర లావాదేవీలు జరిగాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫేక్ ఆర్మీ సర్టిఫికెట్లు సృష్టించి కొంతమంది రియల్ ఎస్టేట్ మాఫియా పేదల భూమిని ఎకరాకు రెండు నుంచి పది లక్షల వరకు చెల్లించి కొంటున్నారని, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆర్మీ సర్టిఫికెట్లు పెట్టి మళ్లీ భూమిని కోట్లల్లో అమ్ముకుంటున్నారని ఆరోపించారు. దీనిపై జిల్లా కలెక్టర్ పూర్తి విచారణ జరిపి ఫేక్ ఆర్మీ సర్టిఫికెట్లను రద్దుచేసి ఈ భూమిని గ్రామస్తులకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించి న్యాయం చేయాలని కోరారు. ఈ భూమిని అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎన్కేపల్లి భూములను కాపాడాలని కోరారు. రైతుల వద్ద నూతన భూమి పాసుబుక్కులో ఉన్నా కూడా వారిని దౌర్జన్యంగా భూముల్లో నుంచి వెళ్లగొట్టి కంచెలు వేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రైతులు నర్సింలు, చెన్నయ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సూర్య

శుక్రవారం
12 జూలై 2024

# లష్కర్‌గూడలో "గీత కార్మిక లైఫ్ సేవ్ కిట్ " ప్రయోగాత్మక పరిశీలన

- క్షేత్రస్థాయిలో పరిశీలించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్
- గీత కార్మికుల ప్రమాదాల నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
- బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ఆధునిక పరికరాలతో ట్రయల్ రన్ నిర్వాహణ
- పరికరాల ఉపయోగంపై గీత కార్మికుల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్న కలెక్టర్
- రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది గీత కార్మికులకు లైఫ్ సేవ్ కిట్‌ను అందించేందుకు కొంత మందితో ప్రయోగాత్మక శిక్షణ
- ప్రమాదాల నివారణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై సంతోషం వ్యక్తం చేస్తున్న గీత కార్మికులు







అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (జూలై-11) : అబ్దుల్లాపూర్‌మెట్ మండలం లష్కర్‌గూడ గ్రామంలో గీత కార్మికుల ప్రమాదాల నివారణకు చేపట్టిన "గీత కార్మిక లైఫ్ సేవ్ కిట్ "ప్రయోగాత్మక శిక్షణ కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ గురువారం క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ టి.దశరథ్, ఆర్డీఓ అనంతరెడ్డి, టాడీ టాపర్ కార్పొరేషన్ యండి ఉదయ్ ప్రకాష్, కల్లు గీత కార్మికులు, గీతా సంఘాల నాయకులతో కలిసి కలెక్టర్ గీత కార్మికుల వృత్తులను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక్ మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలు కల్లుగీత వృత్తి పైనే ఆధార పడి జీవిస్తున్నాయన్నారు. ప్రతి యేట గీత కార్మికులు కల్లుతీసే క్రమంలో ప్రమాదాల భారిన పడుతున్నారని తెలిపారు. కొంత మంది మరణించగా మరికొంత మంది శాశ్వతంగా అంగవైకల్యం భారిన పడుతున్నారన్నారు. దీంతో గీత కార్మిక కుటుంబాలు ఇంటి పెద్దదిక్కును కోల్పోయి రోడ్డున పడుతున్నాయన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి ప్రమాదాలను నివారించేందుకు బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం వారికి అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. గీత కార్మికులు మరణాల భారిన పడకుండా గీత కార్మిక లైఫ్ సేవ్ కిట్ ను ప్రభుత్వం త్వరలో అందుబాటులోకి తీసుకురానుందన్నారు. ఇందులో భాగంగానే ఆధునిక కిట్ల్ పై కొంత మంది గీత కార్మికులకు క్షేత్రస్థాయిలో ప్రయోగాత్మక శిక్షణను అందిండం జరుగుతుందన్నారు. ఈ ప్రయోగాత్మక శిక్షణ ద్వారా వచ్చే ఫలితాలను బట్టి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. గీత కార్మిక లైఫ్ సేవ్ కిట్ రాష్ట్రంలోని లక్షలాది మంది గీతకార్మికులకు అండగా నిలువనుందన్నారు. గీత కార్మికుడు లైఫ్ సేవ్ కిట్ ధరించి సునాయాసంగా తాటి చెట్టు ఎక్కడం పై ట్రయల్ రన్‌ను ట్రైనర్స్ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగిందన్నారు. గీత కార్మికుల సౌకర్యార్థం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఈ సదవకాశాన్ని గీత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## మున్సిపల్ సిబ్బందికి అండగా ఉంటాం : కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 11) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్‌లో మున్సిపల్ సిబ్బందికి నిత్యవసర సరుకులను కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరంలాగానే ఈ యేడాది కూడా మున్సిపాలిటీ వచ్చే కొబ్బరినూనె, సబ్బులు, ఇతర సామాగ్రిని అందించినట్లు వివరించారు. దీంతో పాటు మున్సిపల్‌సిబ్బందికి అండగా ఉంటామని తెలిపారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సత్వరమే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరరహిత సమాజ నిర్మాణంలో పోలీసులు ప్రజలను భాగస్థులను చేయాలి

★బిజెపి నాయకులతో కలిసి నూతన సి.ఐ నాగరాజుగౌడ్‌ను సత్కరించిన బిజెపి మండలాధ్యక్షులు, బిజెపి కిసాన్‌మోర్చా మండల అధ్యక్షులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 11):నేరరహిత సమాజ నిర్మాణంలో పోలీసులు ప్రజలను భాగస్థులను చేయాలని మాడ్గుల మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు నల్లగాసుల  పెద్దయ్యయాదవ్, బిజెపి కిసాన్‌మోర్చా మండల అధ్యక్షులు గజ్జె నిరంజన్‌గౌడ్‌లు కోరారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల అధుపులో పోలీసుశాఖ అలసత్వానికి తావివ్వరాదని వారు కోరారు. మాడ్గుల మండల పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన పలుస నాగరాజుగౌడ్‌ను బిజెపి నాయకులతో కలిసి ఆ పార్టీ మండల అధ్యక్షులు పెద్దయ్యయాదవ్, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షులు నిరంజన్‌గౌడ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. అనంతరం మండలంలో శాంతిభద్రతల పరిరక్ష ణ, అసాంఘీక శక్తుల ఆగడాలను నిలువరించడంలో నిక్కచ్చిగా వ్యవహరించాలని కోరారు. సి.ఐ నాగరాజుగౌడ్‌ను సత్కరించినవారిలో బిజెపి మండల ఉపాధ్యక్షులు ఎరుకలి కాటంగౌడ్, కిసాన్‌మోర్చా జిల్లా కార్యవర్గసభ్యులు గడ్డమీది వెంకటయ్య, బిసి మోర్చా ఉపాధ్యక్షులు తిప్పల యాదయ్య, బిజెవైఎం నాయకులు దామర్ల అశోక్‌ప్రజాపతి తదితరులు ఉన్నారు.

# సల్లంగా చూడమ్మా... మైసమ్మ తల్లి



రాజేంద్రనగర్, మేజర్‌న్యూస్ (జూలై 11) : బుద్వేల్ కట్ట మైసమ్మ దేవాలయంలో వారాహి దేవి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ మహోత్సవాల సందర్భంగా... అమ్మవారిని ప్రతిరోజు ప్రత్యేకంగా అలంకరిస్తున్నారు. స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గురువారం దేవాలయ ఆవరణలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో స్థానిక ప్రాంతాలకు చెందిన మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రతిరోజు దేవాలయంలో వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేపట్టారు.

## పిడిఎస్ రైస్‌ను అక్రమంగా తరలిస్తున్న, గుట్కా వ్యాపారులపైన టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు



తాండూరు పోలీసులు స్వాదీనం చేసుకున్న గుట్కా.

# అత్తాపూర్‌లో ఇస్కాన్‌లో రథయాత్ర

## భక్తులు భారీగా తరలిరావాలని నిర్వహకుల పిలుపు



రాజేంద్రనగర్, మేజర్‌న్యూస్ (జూలై 11) : అత్తాపూర్ ఇస్కాన్ దేవాలయం నుండి ఈ నెల 13న జగన్నాథ స్వామి రథయాత్ర నిర్వహించనున్నట్టు ఇస్కాన్ దేవాలయ జనరల్ మేనేజర్ సచ్చిదానందన్ హరిదాస్, దేవాలయ ప్రతినిధి మధుర కన్నయ్య దాస్ వెల్లడించారు. మధ్యాహ్నం రెండు గంటలకు దేవాలయ ప్రాంగణం నుండి రథయాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. దేవాలయ ఆవరణలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... అత్తాపూర్ ఇస్కాన్ దేవాలయం ఆధ్వర్యంలో మూడవ రథయాత్రను శనివారం నిర్వహిస్తున్నామన్నామని అన్నారు. దేవాలయం ప్రాంగణం నుండి కిషన్ బాగ్, తేజశ్రీ నగర్ నుండి పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వే175వ పిల్లర్ వద్ద గల ఎస్బిఆర్ గార్డెన్ వరకు ఈ రథయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ రథయాత్రలో పదివేల మందికిపైగా భక్తులు హాజరవుతారని తెలిపారు. ఎస్‌బిఆర్ గార్డెన్‌లో సాయంత్రం 6 గంటల నుండి  సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం మహా హారతి, కీర్తనలు, దీపారాధన, డ్రామాతోపాటు మహా హారతి కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ రథయాత్రకు ఇస్కాన్ దేవాలయాల ముఖ్య స్వాములు సీతారామదాసు, వేదాంత చైతన్యదాసు, ప్రదేశం దాసు, వరద కృష్ణ దాసు, చైతన్య అవతార్ దాసు హాజరవుతున్నట్టు తెలిపారు. ప్రతి దేవాలయంలో ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు నిర్వహిస్తారని, కానీ ఇస్కాన్ దేవాలయంలోని ప్రధాన విగ్రహ మూర్తులను రథయాత్రలో ఊరేగిస్తారని తెలిపారు. దేవుడే భక్తుల కోసం వీధుల్లోకి వస్తారని తెలిపారు. పథాన్ని లాగడం ద్వారా మోక్షం లభిస్తుందని తెలిపారు. రథయాత్ర సందర్భంగా భారీ ఏర్పాట్లు చేపడుతున్నట్టు వెల్లడించారు. రథయాత్ర ప్రారంభోత్సవం సందర్భంగా దేవాలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ముగింపు సందర్భంగా ఎస్‌బిఆర్ గార్డెన్‌లో భక్తులకు అన్నదానం ఉంటుందని వెల్లడించారు. ఈ రథయాత్రకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా నిర్వహకులు వెల్లడించారు.

## గడ్డ మల్లయ్య గూడలో గ్రామీణాభివృద్ధి నిర్వాణపై శిక్షణ  ఉపాధి పనులపై పరిశీలన



యాచారం మేజర్ న్యూస్ (జూలై 11): మండల పరిధిలోని గడ్డ మల్లయ్య గూడ గ్రామంలో జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాలకు చెందిన జిల్లా స్థాయి అధికారు లు ఈ కార్యక్రమం నిర్వహించారు. గురువారం అనంతరం.. కోర్సు డైరెక్టర్ శ్రీ లకన్ సింగ్, డి ఆర్ డి ఓ సుభాషినీ, ఎంపీడీవో నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ నాగాలాండ్ ఒరిస్సా కేరళ మహారాష్ట్ర హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 16 మంది జిల్లాస్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీ ఉపాధి పను లను పరిశీలించారు. వర్షాకాలం లో పండ్ల చెట్లను నాటాలని సలహా ఇచ్చారు. జామ తోట, సీతాఫల్ తోట, ఫారం లాండ్, కమ్యూనిటీ హాల్, పల్లె ప్రకృతి వనం, సందర్శించారు, శ్రీ శక్తి భవనంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళల స్వయం ఉపాధి ద్వారా చేపట్టిన కార్యక్రమాలను సందర్శించారు. ఏపీ డి సక్రియ, ఎంపీ ఓ శ్రీలత, ఎ పి ఓ లింగయ్య, ఈసీ శివ , పి ఎస్ దీపిక, టి ఏ లు శ్రీను చారి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మీ ప్రతిభను వెలికితీసే 'ఇంటింటా ఇన్నోవేటర్'... దరఖాస్తు చేసుకోండి

● జిల్లా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి



వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 11): చదువున్నా, లేకపోయినా ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది.దాన్ని వెలికితీసి వారిని ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏటా 'ఇంటింటా ఇన్నోవేటర్' కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. 2024 సంవత్సరానికిగాను ఆరో విడత కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్నవారి నుంచి దరఖాస్తులు కోరుతుంది. వివిధ రంగాల్లో నెలకొన్న సమస్యలకు పరిష్కారం కనుగొనటమే ఈ కార్యక్రమం లక్ష్యం. ఇందులో అన్నదాతలు, విద్యావేత్తలు, వ్యాపారులు, ఉద్యోగులు, గృహిణులు.. ఇలా ఎవరైనా ఆవిష్కరణలు చేయవచ్చని ప్రభుత్వం చెప్పింది. తమ ఆలోచనలకు సృజనాత్మకతను జోడించి పూర్తి వివరాలతో తమ ప్రయోగ వివరాలను తెలియజేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఆవిష్కరణలను ఎంపిక చేసి ప్రోత్సాహక బహుమతులను అందజేస్తుంది.గురువారం రోజున జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ చాంబర్ లో నిర్వహించిన ఇంటింటా ఇన్నోవేటర్ గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రామ్ రాష్ట్ర వ్యాప్తంగా కొత్త ఆవిష్కరణలు గుర్తించేందుకు ఎంతో ఉపయోగపడుతుంది. విభిన్న వర్గాల ప్రజల్లో దాగి ఉన్న ప్రతిభను పెంపొందించడంలో ఇది కీలకపాత్ర పోషిస్తుంది. గతంలో కంటే ఈ ప్రోగ్రామ్‌కు ఎక్కువ మంది దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలి' అని ఆయన తెలిపారు.'ఇంటింటా ఇన్నోవేటర్ 2024' కార్యక్రమంలో పాల్గొనే ఆవిష్కర్తలు ఆగస్టు 3వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటనలో పేర్కొంది. వారి వివరాలను వాట్సాప్ 9100678543కి పంపించాల్సి ఉంటుంది.ఆగస్టు 15 వ,తేదీ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణలు ప్రదర్శన ఉంటుందని అన్నారు.దరఖాస్తు విధానం..దరఖాస్తుదారు పేరు, వయసు, ఫొటో, వృత్తి, గ్రామం, మండలం వంటి వివరాలు ప్రాథమికంగా పంపించాలి. దాంతో పాటు 100 పదాలలోపు ఆవిష్కరణ గురించి క్లుప్తంగా వివరించాలి. ఆవిష్కరణకు సంబంధించి రెండు నిమిషాల నిడివి ఉన్న రెండు వీడియోలు, నాలుగు ఫొటోలు తీసి పంపాల్సి ఉంటుంది.తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో అన్ని రంగాలకు చెందిన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్నట్లు ప్రభుత్వం చెప్పింది. స్థానిక సవాళ్లకు పరిష్కారం అందించే వాటిపై ఎక్కువ దృష్టి పెట్టాలని కోరిందని ఆయన తెలిపారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి ఆగస్టు 15, 2024న ప్రోత్సాహకాలు అందిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబ శివరావు,జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జిల్లా వ్యవసాయ అధికారిణి రేఖ మేరీ,ఈ-డిస్ట్రిక్ట్ అధికారి భాను ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 19న కొబ్బరికాయల పూజా సామాగ్రి అమ్మకానికి వేలం పాట

● ఆలయ కార్యనిర్వాణ అధికారి వి నరేందర్



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జులై 11): వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పేట మండలంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ శంకర్ భారత్ మహారాజ్ ఆశ్రమంలో గల ఎంకేతల శనేశ్వర దేవాలయంలో ఈనెల 19న కొబ్బరికాయల పూజ సామాగ్రి విక్రయానికి వేలం వేస్తున్నట్లు కార్యనిర్వహణ అధికారి వి నరేందర్ తెలిపారు వేలంపాటలో పాల్గొనేవారు కొబ్బరికాయలతో పాటు పూజా సామాగ్రి 30 రూపాయలకు విక్రయించాలని నిర్ణయించారు వేలం పాటలో పాల్గొనేవారు ఆలయ కమిటీకి సంబంధం లేని వారు అర్హులని తెలిపారు వేలంపాట పూర్తయిన వెంటనే 50% రూపాయలు చెల్లించి రసీదు పొందాలని వారు సూచించారు దుకాణదారులు దేవదయ శాఖ నియమాలు పాటించాలని వారు సూచించారు ఈ వేలం పాట ఆలయ ప్రాంగణంలోని కార్యాలయంలో 10, వేలు ముందుగా చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని వారు తెలిపారు ఈ వేలం పాట ఈనెల 19న శుక్రవారం ఉదయం11..30ని..జరుగుతుందని ఆసక్తి గల వ్యాపారస్తులు సకాలంలో హాజరుకావాలని వారు సూచించారు.

# యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

## మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి



నూతన కేఫ్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 11 ): యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూ సమయాన్ని వృథా చేసుకోకుండా స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని కొడంగల్ మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. గురు వారం కొడంగల్-తాండూర్ రోడ్డులో నూతన కింగ్స్ ఇరానీ కేఫ్‌ను ప్రారంభిం చారు. గ్రామీణ ప్రాంత యువతీ యువకుల్లో సృజనాత్మకతకు కొదువలేదని తెలిపారు. ఉపాధి పొందడంతో పాటు మరో నలుగురికి ఉపాధి చూపించిన వారు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఎస్.ఎం.గౌసన్, ఆసిఫ్‌ఖాన్, ఎస్బీ.గుల్షన్, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ మునీర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నయీమ్, మాజీ సర్పంచ్ పకీరప్ప, దత్తునాయక్, ఖలేద్, ఎండీ.రహీం, వాహేద్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలి



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (జులై 11): వర్షాకాలం సందర్భంగా హాస్టల్లో ఉంటున్న విద్యార్థులు అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జినుగుర్తి పీహెచ్సీ డాక్టర్ రశీదు అన్నారు. గురువారం మండల పరిధిలోని జినుగుర్తి సమీపంలో ఉన్న కేజీబీవీ,గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహం, మైనార్టీ బాలుర వసతి గృహంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టరు రశీదు మాట్లాడుతూ.. ప్రతి ఒక్క వి ద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. హాస్ట ల్లో వేడి చేసి చల్లార్చి నీటిని తాగాలని సూచించారు. హాస్టల్ పరిసరాలను - పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ల్యాబ్ టెక్నిషియన్, ఏఎన్ఎంలు, హాస్టల్ నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉమ్రా యాత్రికుడికి సన్మానం



కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 11) : కొడంగల్ పట్టణానికి చెందిన మొహ్మద్ అబ్దుల్ కబీర్ ఉమ్రాకు వెళ్తున్న సందర్భంగా ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బీ.గుల్షన్ ఆధ్వర్యంలో సన్మానించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో పూలమాలలు, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎండీ.సర్తాజ్ హుసేన్, షేక్ రుమాన్, సయ్యద్ ముస్తఫా, ఎండీ.ముర్తజహుసేన్, ఎండీ.అజహర్, ఎండీ.షనావాజ్ హుసేన్, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మైనారిటీ నాయకులు ఎస్.ఎం.గౌసన్ ఆధ్వర్యంలో స్థానిక మక్కా మస్జీద్‌లో మొహ్మద్ అబ్దుల్ కబీర్‌ను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫ్‌ఖాన్, షేక్ అహ్మద్, అబ్దుల్ కరీం, సయ్యద్ ఇసాక్ పాష, షేక్ ఆదిల్, సయ్యద్ వాహెద్, ఎం.ఏ.రహీం, సయ్యద్ మహమూద్, అబ్దుల్ ఖదీర్, అబ్దుల్ ఖాదర్, సయ్యద్ ఖైరత్ అలీ, షేక్ ఖాలీద్, సలీం తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్‌ను కలిసిన భాస్కర్ యాదవ్



మేడ్చల్, మేజర్ న్యూస్ (జులై 11) :బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ను గురువారం మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డితో కలిసి నగరంలోని కేటీఆర్ నివాసంలో ఆయనను కలిశారు . మేడ్చల్ లో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించడం జరిగిందని భాస్కర్ యాదవ్ తెలిపారు.

# కలెక్టర్, ఎస్సీని కలిసిన మాజీ ఎమ్మెల్యే డా.మెతుకు ఆనంద్



కలెక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం.

వికారాబాద్,మేజర్‌న్యూస్(జూలై11):వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డా.మెతుకు ఆనంద్ గురువారం తన అనుచరులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలతో కలిసి వికారాబాద్ జిల్లా కొత్త కలెక్టర్ ప్రతీక్ జైన్,వికారాబాద్ జిల్లా కొత్త ఎస్పీ కె.నారాయణ రెడ్డిలను వారి వారి చాంబర్‌లలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు అనంతరెడ్డి,గోపాల్,వేణుగోపాల్ రెడ్డి,పాండు,రాజమల్లు,అశోక్, ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



ఎస్పీకి మొక్కను అందజేస్తున్న దృశ్యం.

# గ్రూప్-1 మెయిన్స్ పోటీ పరీక్షల ఉచిత శిక్షణ తరగతులకు మైనారిటీలు జూలై 19లోగా దరఖాస్తు చేసుకోవాలి

● జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి హన్మంత్ రావు



వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై11):తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ స్టడీ సర్కిల్ మైనారిటీ సంక్షేమ శాఖ గ్రూప్ వన్ మెయిన్స్ పోటీ పరీక్ష శిక్షణ కోసం జూలై 19 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి హనుమంతరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ స్టడీ సర్కిల్ మైనారిటీ సంక్షేమ శాఖ గ్రూప్ వన్ మెయిన్స్ పోటీ పరీక్షల కోసం మైనారిటీ కులాల అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించుటకు నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. ఈ శిక్షణ తరగతులను అర్హులైన జిల్లా మైనారిటీలు ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బుద్దులు, జైనులు, పార్శీలు, తమ దరఖాస్తులను జూలై 19 లోగా తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్ మూడవ ఫ్లోర్, జామియా నిజాంయ కాంప్లెక్స్ , గన్ ఫౌండ్రీ, హైదరాబాద్ లో సమర్పించాలని హైదరాబాద్ నది సమర్పించాలన్నారు. జులై 22 నుంచి దరఖాస్తు సమర్పించిన వారికి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని చెప్పారు. మరిన్ని వివరాల కోసం 040-23236112 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలన్నారు.

## విఘ్నేశ్వర కాలనీలో నివాసాల మధ్య క్రిస్టియన్ స్మశానవాటిక ఏర్పాటును ఖండించిన తోకల శ్రీనివాస్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 11) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని విఘ్నేశ్వర కాలనీలో ప్రజలకు ఇష్టానికి వ్యతిరేకంగా క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్‌ను స్థానికంగా ఏర్పాటు చేయడం సబబు కాదని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. విఘ్నేశ్వర కాలనీలో బుధవారం బలవంతంగా నిర్మాణాలు చేపట్టేందుకు వచ్చిన సిబ్బందికి, కాలనీవాసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కాలనీవాసులను బెదిరింపులకు గురి చేసి నిర్మాణాలు చేపట్టాలని చూడటంతో కాలనీవాసులు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డిని ఆశ్రయించారు. ఈ మేరకు గురువారం ఆయన కాలనీలో పర్యటించారు. స్థలాన్ని పార్కుకు అనువుగా మార్చుకుంటే బాగుంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని స్మశానవాటికను మరో చోట ఏర్పాటు చేయాలన్నారు. నివాసాల మధ్య ఏర్పాటు చేయడం వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతారన్నారు. కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఇళ్లను కొనుగోలు చేస్తే వారికి అశాంతి మిగిలేలా చేయవద్దన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా విగ్నేశ్వర కాలనీలో క్రిస్టియన్స్ సమాజానికి చెందిన స్మశానవాటిక పనులను చేపట్టకుండా అడ్డుకుంటామన్నారు. అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి స్మశానవాటికకు మరో స్థలాన్ని కేటాయించేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మహలింగంగౌడ్, కే.మహేష్ యాదవ్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా నిర్మూలనకు భాగస్వాములు కావాలి : డీఆర్‌డీఏ పీడీ నిర్మల

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 11) ః మానవ అక్రమ రవాణా నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ మేనేజర్ నిర్మల, ఏపీఎం శోభారాణి, ప్రజ్వల సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ బలరామకృష్ణ అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఉచిత శిక్షణ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచంలోనే అతిపెద్ద 3వ నేరమని, ప్రతిరోజు ఎంతోమంది అమ్మాయిలు, మహిళలు అక్రమ రవాణాబారిన పడుతున్నారని, పేద, మధ్యతరగతి వారు ఉద్యోగం, ప్రేమ, పెళ్లి, సినిమాల అవకాశాల పేరుతో మోసాలకు గురవుతున్నారని తెలిపారు. వీటిపై అవగాహన పెంచుకుని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజ్వల సంస్థ గత 28సంవ్సరాల నుంచి లౌగింక వ్యాపారానికి వ్యతిరేకంగా పనిచేసి 28వేల600మంది అమ్మాయిలను కాపాడి పునరవాసం కల్పించడం జరిగిందన్నారు. సంస్థ వ్యవస్థాపకురాలు పద్మశ్రీ అవార్డు గ్రహీత డా.సునీతకృష్ణ సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్ సహకారంతో పనిచేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో అన్ని డీఆర్‌డీఏలోని



వీఓఏలకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణలో ఇచ్చిన అంశాలపై కళాశాలలో, పాఠశాలలో అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రజ్వల సిబ్బంది సురేష్‌కుమార్, అనిల్, అంబర్‌సింగ్, మిథాలిరాజ్, కమ్యూనిటి కోఆర్డినేటర్ షబ్బీర్, నర్సింలు, శ్రీనివాస్, సాగర్, యాదయ్య, ప్రభాకర్, వీఓఎల్ ఉన్నారు.

## చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ కరపత్రాల పంపిణి



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 11): విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ ఉదాసీనతను నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 22న నిర్వహించే ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు సిద్ధూ మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు గత 6 సంవత్సరాలుగా విద్యార్థులకు స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నాయన్నారు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సుమారు 730 కోట్ల రూపాయల నిధులు విడుదల కావాల్సి ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.నూతన ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు గడుస్తున్నా విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. నేటికీ విద్యాశాఖకు మంత్రి లేకపోవడం సిగ్గుచేటని సిద్ధూ విమర్శించారు.విద్యా శాఖ మంత్రి లేకుండా విద్యారంగ పరివేక్షణ ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. జిల్లాలో విద్యార్థులకు చెల్లించాల్సిన 730 కోట్ల రూపాయలు తక్షణమే ప్రభుత్వం విడుదల చేయాలని సిద్ధూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ నాయకులు వంశీ, ప్రభాకర్, కార్తిక్, బన్నీ, గణేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు అప్పగించవద్దని కార్మికుల ధర్నా



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (జూలై-11) : మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థ అయిన అక్షయపాత్రకు అప్పగించవద్దని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు గురువారం అబ్దుల్లాపూర్‌మెట్ మండల ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ కార్యక్రమానికి సీఐటియూ మండల కన్వీనర్ ఏర్పుల నర్సింహా ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం ఏర్పడినప్పటి నుంచి గ్రామాల్లో ఉన్న డ్వాక్రా గ్రూపు నుంచి ఎంపిక చేసే కొంతమందితో నిర్వహిస్తున్నారన్నారు. ఎటువంటి జీతం లేకుండా వంట పాత్రలు ఇవ్వకుండా గ్యాస్ సౌకర్యం లేకుండా తమ సొంతంగా డబ్బులు ఖర్చు చేసి పిల్లలకు వంట చేసి పెడుతున్నారన్నారు. ప్రభుత్వం కార్మికులకు ఇస్తున్న బిల్లులు ఏమాత్రం సరిపోవన్నారు. అయిన భరిస్తూ గత 23 సంవత్సరాలుగా వంట చేసి పెడుతున్నారన్నారు. సేవా దృక్పథంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చేస్తున్న కార్మికులను గుర్తించి వారికి కనీస గౌరవ వేతనం ఇవ్వకపోగా ఈ విధుల నుంచి వారిని తొలగించే కుట్ర చేయడం సరైంది కాదన్నారు. తాజా ప్రభుత్వం కార్మికుల పొట్టగొట్టి స్వచ్ఛంద సంస్థ అయిన అక్షయపాత్రకు అప్పగించాలని పెద్ద కుట్ర చేస్తుందన్నారు. మహిళలకు అన్యాయం చేసేలా ఉన్న ప్రభుత్వ నిర్ణయం వెనక్కు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంఠ మంజుల, లక్ష్మమ్మ, రమాదేవి, పుష్ప, అలివేలు, నాగరాణి, మంగ, ఇందిరా, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వరం సిఎమ్ రిలీఫ్ ఫండ్



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జూలై 11) : పేద ప్రజలకు వరం సిఎమ్ రిలిఫండ్ అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గురువారం అన్నారు. రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల పరిధిలోని ఆగిర్యాల గ్రామానికి చెందిన బానుప్రసాద్ తండ్రి రాజు కు ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో సిఎమ్ రిలిఫండ్ రూ.4,50,000 లక్షల చెక్కును ఎమ్మెల్యేవీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యె మాట్లాడుతూ... నిరుపేద ప్రజలకు సిఎం రిలిఫండ్ కొండంత ధైర్యాన్ని ఇస్తుందని అన్నారు. ఆపద సమయంలో అండగా నిలుస్తుందని తెలిపారు. చెక్కును అందుకున్న బానుప్రసాద్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 11): కందుకూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో సరిత అధ్యక్షతన సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మెదడు వాపు రాకుండా ఇచ్చే వ్యాక్సిన్, స్టాప్ డయేరియా క్యాంపెయిన్, అడల్ట్ బి సి జి వ్యాక్సినేషన్ కార్యక్రమం పై మండల టాస్కోర్స్ సమావేశం చర్చించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు, రాచలూరు, లేమూరు వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, టీచర్లు, అంగన్వాడి టీచర్లు మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకునేటువంటి జాగ్రత్తలు మరియు వచ్చినచో ఏ విధంగా మనల్ని రక్షించుకోవాలని సూచించారు. అలాగే మెదడు వాపు వ్యాక్సిన్ మన మండలంలో ఈనెల 25 నుండి ఆగస్టు 15 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## జనాభా నియంత్రణపై అవగాహన కలిగి ఉండాలి

### -డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో దామోదర్




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 11) ః జనాభా నియంత్రణకు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో దామోదర్ అన్నారు. జిల్లా కలెక్టర్, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం ప్రపంచ జనాభా నియంత్రణ దినోత్సవం సందర్భంగా చేవెళ్లలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఒక బిడ్డ ఇంటికి వెలుగు అన్నారు. జనాభా నియంత్రణకు బిడ్డ బిడ్డకు మధ్య అంతరా ఇంజెక్షన్ వాడి జనాభాను నియంత్రించాలన్నారు. సంతానానికి సంతానానికి మధ్య గ్యాప్ ఉంటే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఆరోగ్యం పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ప్రస్తుతం డెగ్యూ జ్వరాలు వస్తున్నందున ఎప్పటికప్పుడు వైద్యుల సలహాలు పాటించి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో ఫీవర్ సర్వే నిర్వహించాలని సూచించారు. అనంతరం చన్‌వెల్లి, గుండాల గ్రామాల్లో డెగ్యూ వ్యాధి నివారణకు మందును పిచికారి చేశారు. ఈకార్యక్రమంలో సీహెచ్‌వో గోపాల్‌రెడ్డి, మంజుల, సంతోష, ఎంపీహెచ్‌వో బాలరాం, ఆలూరు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, ఎంఎల్‌హెచ్‌పీలు, ఎల్‌టీడీఈవోఎస్, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు ఉన్నారు.

# పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు, సిబ్బంది ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి

- జిల్లాలోని పాఠశాలల్లో హెల్త్ స్క్రీనింగ్ ప్రారంభం
- డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్
- రిక్షా కాలనీలో కెజీబివిని సందర్శించిన డిఎంహెచ్ఓ



వికారాబాద్‌లోని కెజీబీవిలో హెల్త్ స్క్రీనింగ్‌ను పరిశీలిస్తున్న డిఎంహెచ్ఓ

వికారాబాద్,మేజర్‌న్యూస్(జూలై 11)ః పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు ,సిబ్బంది ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన వికారాబాద్ పట్టణంలోని రిక్షా కాలనీలో గల కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల మరియు కళాశాలలోని వంటశాల, భోజనశాల మరియు నీటి సరఫరా పైపులైన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రస్తుతము జిల్లాలో అక్కడక్కడ హాస్టల్ విద్యార్థులకు సంక్రమిస్తున్న అంటువ్యాధులను నివారించడానికి జిల్లాలోని అన్ని హాస్టల్లో మరియు రెసిడెన్షియల్ పాఠశాలల్లో పనిచేసే నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు ఫుడ్ హ్యాండ్లర్స్ కు ఏవైనా అంటువ్యాధులు ఉన్నావేమో గుర్తించడం కోసం హెల్త్ స్క్రీనింగ్ ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభించినట్లు తెలిపారు. ఈ స్క్రీనింగ్ ద్వారా సిబ్బందికి ఏవైనా వ్యాధులు ఉన్నట్లయితే వారికి తగు చికిత్స అందించి ప్రాథమిక దశలోనే వ్యాధిని నివారించడమే కాకుండా వీరి నుండి విద్యార్థులకు కూడా సంక్రమించకుండా జాగ్రత్త పడిన వాళ్ళము అవుతామన్నారు. కాబట్టి హాస్టల్లో మరియు రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేసే సిబ్బంది అందరూ కూడా వైద్య ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచిన, అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటాం

- తహసిల్దార్ మురళీధర్


సూర్య
11 Jul 2024 - Page 7
నిద్రోతున్న నిఘా వ్యవస్థ....అడ్డదారిలో రేషన్ బియ్యం

సూర్యతో ప్రచురితమైన కథనం.

కుల్కచర్ల, మేజర్‌న్యూస్ (జూలై11):నేటి దిన పత్రిక “సూర్య”లో గురువారం “నిద్రోతున్న నిఘా వ్యవస్థ....అడ్డదారిలో రేషన్ బియ్యం”అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి మండల తహసీల్దార్ మురళీదర్ స్పందించారు.పేద ప్రజలకు అందవలసిన రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచిన అక్రమంగా విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.గురువారం ఆయన మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ....పేద ప్రజలకు చేరవలసిన రేషన్ బియ్యం అక్రమంగా వ్యాపారులకు సరఫరా అవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కొంతమంది వ్యాపారులు అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచు కొని అధిక ధరలకు విక్రయి స్తున్నట్లు సమాచారం ఉందని అక్రమంగా రేషన్ బియ్యం విక్రయించిన అక్రమంగా నిల్వ ఉంచిన అటువంటి వారిపై పీడియాక్టు నమోదు చేసి అట్టి వ్యాపారం లైసెన్స్ రద్దుచేసి అక్రమంగా రేషన్ బియ్యం సరఫరా చేస్తున్న రేషన్ డీలర్ల పై కూడా కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. సిబ్బంది కొరతతో పని ఒత్తిడి వల్ల రేషన్ షాప్ లో తనిఖీలు చేయడం లేదని త్వరలోనే రేషన్ షాప్ లో తనిఖీలు చేస్తామని అక్రమంగా రేషన్ బియ్యం విక్రయిస్తున్న వ్యాపారసులపై కూడా పోలీసు యాక్షన్ తీసుకుంటామని అయినా తెలిపారు. ప్రజలు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ సరుకులను వినియోగించుకోవాలని విక్రయించరాదని సూచించారు.



తహసీల్దార్ మురళీధర్.

# తాండూరులో గుట్కా స్థావరాలపై మెరుపు దాడులు చేసిన పోలీసులు

- లక్షల విలువైన గుట్కా ప్యాకెట్లు స్వాధీనం
- దాడులకు పూనుకున్న టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీసులు




పోలీస్ స్టేషన్‌కు తరలిస్తున్న గుట్కా ప్యాకెట్లు

తాండూరు మేజర్ న్యూస్ (జులై 11)ః వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని వివిధ చోట్ల గురువారం నాడు గుట్కా స్థావరాలపై పోలీసులు మెరుపు దాడులు చేశారు. ఈ దాడుల్లో జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు పోలీసులు ఈ మెరుపు దాడులు నిర్వహించారు. రెండు చోట్లా జరిగిన దాడుల్లో దాదాపుగా ఆరున్నర లక్షల రూపాయల విలువైన గుట్కా ప్యాకెట్లు,పాన్ మసాలా,తదితర నిషేధిత వస్తువులను పోలీసులు పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకున్నారు. ఈ గుట్కా ప్యాకెట్లు పెద్ద ఎత్తున నిల్వ ఉంచిన ఒక మహిళ కౌన్సిలర్ భర్త తోపాటు నందకుమార్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి నుండి స్వాధీనం చేసుకున్న నిషేధిత గుట్కా,తదితర వస్తువులను పోలీసులు,పోలీస్ స్టేషన్ కు తరలించారు. తాండూరులో పెద్ద ఎత్తున గుట్కా ప్యాకెట్లు లభ్యం కావడంతో ఎక్కడ చూసినా ఇదే చర్చ సాగుతోంది. ఎట్టకేలకు తాండూరు టౌన్ పోలీసులు పలువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఇప్పాయిపల్లిలో ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలు



విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న దృశ్యం.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 11)ఃకుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని అధిక జనాభా వల్ల కలిగే నష్టాలు, ప్రస్తుత జనాభా నుండి మనం ఎదుర్కొంటున్న సమస్యలు అనే విషయాలపై వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అత్యున్నత ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పాండురంగయ్య మాట్లాడుతూ... ప్రపంచ జనాభా పెరగడానికి సమాజంలో నిరక్షరాస్యత, పేదరికం, మొదలగు సమస్యలతో జనాభా పెరగడానికి కారణం అని చెప్పారు. జనాభా నియంత్రణకు నిరక్షరాశులకుఅవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం కిరణ్ కుమార్, సరిత, రుక్మిణి, శివ శంకర్, శ్యాంసుందర్, యాదయ్య, మహమ్మద్ అహ్మద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

- ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్



విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న దృశ్యం.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 11)ఃస్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని తిరుమలాపూర్ ప్రాథమిక పాఠశాలలో అంకిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, మ్యాట్లు, చెప్పులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు అంకిత ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంకిత ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి రవికుమార్, గ్రామస్తులు ఉమా శంకర్ గౌడ్, మల్లేష్, చెన్నయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## డి ఎం హెచ్ ఓ ఆదేశాల మేరకు పాఠశాలల్లో హెల్త్ స్క్రీనింగ్



హెల్త్ స్క్రీనింగ్ చేస్తున్న దృశ్యం.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(జూలై11)ఃడిఎంహెచ్ ఓ పాల్వాన్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం పెద్దముల్ మండలం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం మారేపల్లి (గ్రామం) మరియు మహాత్మ జ్యోతిబాపూలే బాలురు గురుకుల పాఠశాలలో మంబాపూర్ (గ్రామం) నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు కుకింగ్ అండ్ క్లీనింగ్ స్టాఫ్ వారందరికీ డాక్టర్ బుచ్చి బాబు ఆధ్వర్యంలో కాంప్రహెన్సీ హెల్త్ స్క్రీనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బుచ్చి బాబు మాట్లాడుతూ..... పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది రవికుమార్ అరెస్టు పట్ల ఆమనగల్లు బార్ అసోసియేషన్ నిరసన



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 11): సిద్దిపేట జిల్లాకు చెందిన న్యాయవాది రవికుమార్‌పై పోలీసులు వ్యవహరించిన తీరుపట్ల గురువారం ఆమనగల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి బాధిత న్యాయవాదికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లేపల్లి జగన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయవాదుల పాత్ర కీలకమని, ప్రజల హక్కులను కాపాడడం కోసం, ప్రజల తరఫున నిత్యం పోరాడే వ్యక్తులు న్యాయవాదులు మాత్రమేనని, అలాంటి న్యాయవాదుల పట్ల పోలీసులు అమానవీయ స్థితిలో చేతులకు బేడీలు వేసి కోర్టుకు తీసుకురావడం గర్హణీయమన్నారు. న్యాయవాది రవికుమార్ పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును యావత్తు న్యాయవాద వ్యవస్థతో పాటు సమాజానికి, ప్రజలకు తీవ్ర అవమానకరమైనదన్నారు. ఇలాంటి చర్యలు భవిష్యత్తులో జరగకుండా అరెస్టు విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరుని ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని తెలంగాణ బార్ కౌన్సిల్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయవాది రవికుమార్‌కి న్యాయం జరిగేవరకు, సంబంధిత పోలీసులపై చర్యలు తీసుకునే వరకు బార్ అసోసియేషన్ అండగా ఉంటుందని మల్లేపల్లి జగన్ వివరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆమనగలు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దుద్దు ఆంజనేయులు, జాయింట్ సెక్రెటరీ రామకృష్ణ,, లైబ్రేరియన్ శేఖర్ , సీనియర్ న్యాయవాది యాదిలాల్, న్యాయవాదులు శ్రీనివాస్, మల్లేష్ , సంతోష్ , జగన్, గణేష్, బిక్య, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లి తాజా మాజీ సర్పంచ్‌కు మాతృవియోగం

★పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు, తాజా మాజీ జడ్పిటిసి, డిసిసి కార్యదర్శి, వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచ్‌లు, నాయకులు



మాజీ సర్పంచ్ మాతృమూర్తి పులికంటి మైసమ్మ ( ఫైల్ ఫోటో)

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 11): మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి తాజా మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ మండల గౌరవాధ్యక్షులు పులికంటి లక్ష్మయ్య, ఉపాధ్యాయ సంఘం నాయకులు పులికంటి చంద్రయ్య, టియూటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి పులికంటి మొగులయ్యలకు మాతృవియోగం సంభవించింది. వారి తల్లి పులికంటి మైసమ్మ (76) గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ గురువారం తెల్లవారుజామున మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, తాజా మాజీ జడ్పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి, ఆర్కపల్లి తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, ఇర్విన్ తాజా మాజీ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, కొల్కులపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ రాజమోని రమేష్‌యాదవ్‌తో పాటు జిల్లా గ్రంధాలయసంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య, కొత్తబ్రాహ్మణపల్లి గొర్లకాపరుల సంఘం అధ్యక్షులు వి. గంగరాజు, రైతుసమన్వయసమితి మాజీ అధ్యక్షులు రాజమోని నర్సింహ్మయాదవ్, కాశగూడెం మాజీ సర్పంచ్ సైదులు, వివిధ గ్రామాల నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై మైసమ్మ పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, కుటుంబీకులను పరామర్శించారు.సాయంత్రం బంధువులు, కుటుంబీకులు, గ్రామస్థుల వీడ్కోలు మధ్య అంత్యక్రియలు నిర్వహించారు.

### శిథిలావస్థకు చేరిన పాఠశాల వంట గది

## అధికారులు నాయకులు స్పందించాలి

**బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ అనిల్ ముదిరాజ్**





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 11) : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బోజనం ఏర్పాటు చేసే వంటగది శిథిలావస్థకు చేరిందని బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ అన్నారు. బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ బుదవారం పాఠశాలలోని మౌళిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల విధ్యాధికారి కార్యలయం ప్రక్కనే ప్రాథమి పాఠశాల నడుస్తూన్నా, విద్యార్థులకు ఏర్పాటుచేసే మధ్యాన బోజనానికి ఇబ్బందులు ఏదుక్కుంటున్న ఏమాత్రం పట్టించుకోక పోవడం సోచనీయమన్నారు. వంటశాల పై కప్పు రేకులు కూలిపోవడం వల్ల, వర్షం సమయంలో కట్టెలు తడిసి విపరీతమైన పొగ వచ్చి స్కూల్ ప్రాంగణం చుట్టుకోవడం, వర్షం వల్ల విద్యార్థులకు భోజనం వండడం ఇబ్బంది కావడం, వంట సమయానికి కాకపోవడం వల్ల విద్యార్థులు పస్తులు ఉండటం జరుగుతుందని మధ్యాన బోజన కార్మికు ఆవేదన వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు. వంటశాలలో టేబుల్స్ లేని కారణంగా నేలపై కూరగాయలు కోయడం వల్ల రాళ్లు రావడం, వంటశాల రూమ్ తలుపులు, కిటికీలు లేక భద్రత లేకపోవడం, నేలను పంది కొక్కుల రంధ్రాలు చేసి సామాన్లు చిందర వందర చేయడంవల్ల తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇకనైన అధికారులు, నాయకలు స్పందించి వంతశాలను బాగుచేయించాలని పద్మ అనిల్ కోరారు.

## పూరి జగన్నాధ్ రథయాత్రను విజయవంతం చేయాలి

**– రథయాత్ర నిర్వాహణ వ్యవస్థా ప్రముఖులు పాపిశెట్టి రాము**





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 01): హైద్రాబాద్ కూకట్‌పల్లి ఇస్కాన్ దేవాలయ సౌజన్యంతో శుక్రవారం ఆమనగల్లు పట్టణానికి విచ్చేస్తున్న పూరి జగన్నాధ్ (శ్రీకృష్ణుడు) రథయాత్రకు భక్తులు, పార్టీలు, సంఘాలకు అతీతంగా నాయకులు, ప్రజాప్రతినిధులు తరలివచ్చి విజయవంతం చేయాలని రథయాత్ర నిర్వాహణ వ్యవస్థా ప్రముఖులు పాపిశెట్టి రాము కోరారు. స్వామివారి రథయాత్ర మధ్యాహ్నం 3-30 గంటలకు ఆమనగల్లు పట్టణ సమీపంలోని అయ్యప్పకొండ నుండి ప్రారంభమై అయ్యప్పకొండ నుండి మార్కండేయటెంపుల్ దేవాలయం వరకు కొనసాగుతుందని, అనంతరం పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో ప్రత్యేక పూజలు, ప్రవచనాలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈమేరకు పూరి జగన్నాధ్ రథయాత్ర గురువారం పట్టణానికి చేరుకోవడంతో స్థానిక మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు నిర్వహించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ శుక్రవారం పట్టణంలో వైభవంగా నిర్వహించే పూరి జగన్నాధ్ రథయాత్రకు ఆమనగల్లు మండలంలోని గ్రామాలు, తాండాలతో పాటు సమీప మండలాలైన మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్, వెల్దండ మండలాలకు చెందిన భక్తులు, ప్రజలంతా అధికసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఆసుపత్రి ఖర్చులకు ఆర్థిక సహాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 11) : మండల పరిదిలోని పడకల్ గ్రామ పంచాయతీకి చెందిన బండగల్ల రవి తండ్రి పాపయ్య బ్రెయిన్ స్టోక్‌తో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా రవి ఆరోగ్య విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ స్పందించి తక్షణ సహాయంగా తన ట్రస్టు ద్వార బాదితుని ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 5వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పడకల్ గ్రామ నాయకులు చెవిటి విజయ్ కుమార్, చెవిటి శ్రీశైలం, సిల్వర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## బస్సులు లేక విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు

**–కళాశాల, పాఠశాల సమయాల్లో ప్రత్యేక బస్సులు నడపాలి : ఏబీవీపీ డిమాండ్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 11) ః బస్సులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కళాశాల, పాఠశాల సమయంలో ప్రత్యేక బస్సులు నడపాలని ఏబీవీపీ చేవెళ్ల నగర కార్యదర్శి మహిపాల్ అన్నారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం వికారాబాద్ డిపో స్టాండ్ కంట్రోలర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం అవసరాలు, స్వార్థం కోసం ప్రవేశపెట్టిన పథకాలతో సామన్య ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలమంది విద్యార్థులు బస్సు పాసులు చెల్లించి చదువుకుంటున్నారని తెలిపారు. సమయానికి బస్సులు లేక కళాశాలకు, పాఠశాలకు వెళ్లాలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యార్థుల కోసం శంకర్‌పల్లి, వికారాబాద్ డిపోల బస్సులు సాయంత్రం వేళలో ప్రత్యేక బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ప్రదీప్, రాఘవేందర్, కిషోర్, ప్రేమ్, నితీష్, శ్రీకాంత్, హాఫీజ్, మోహన్, ప్రణయ్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ప్రజల కోసం నిరంతరం పని చేసే సిబ్బందికి అండగా ఉంటాం

**– కౌన్సిలర్లు పత్తి శ్రీకాంత్, పత్తి ప్రవీణ్, లక్ష్మీ ప్రవళిక కిరణ్, ఉషారాణిలు**



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 11) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్‌సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా తమకు తెలియజేస్తే సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కౌన్సిలర్లు పత్తి శ్రీకాంత్, పత్తి ప్రవీణ్, లక్ష్మీ ప్రవళిక కిరణ్, ఉషారాణిలు అన్నారు. గురువారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 6,8, 9, 17 వ వార్డులలో వార్డుల వారిగా సానిటేషన్, ఎలక్ట్రికల్, వాటర్‌లైన్ మెన్‌లకు యూనిఫాంలు, సబ్బులు, నూనె, టవ ల్స్‌ను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిబ్బంది నిరంతరం ప్రజల కోసం పని చేస్తుంటారని వివరించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగినా సత్వరమే అక్కడకు చేరుకొని వాటి పరిష్కారానికి చొరవతో పని చేస్తున్నట్లు వివరించారు. ఈ మేరకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటిని తమ దృష్టికి తీసు కురావాలని మున్సిపల్ సిబ్బందికి అండగా నిలిచి పరిష్కరిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ సూపర్‌వైజర్ లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలను అభివృద్ధి చేస్తాం

**మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 11) : నార్సింగి మున్సిపాలిటీలో స్మశానవాటికలను దూరదృష్టితో అభివృద్ధి చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవులలో స్థానిక కౌన్సిలర్ లంకల పద్మవీరరెడ్డితో కలిసి రూ. 30 లక్షల వ్యయంతో ముస్లిం సోదరుల స్మశానవాటిక పనులను మున్సిపల్ చైర్మెన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా సత్వరమే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో స్మశానవాటికలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. స్మశానవాటికలలో మౌలిక సదుపాయాలను సైతం ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు కావాల్సిన సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండిపేట్ మండల మాజీ చైర్మెన్ నెలిపల్లి బుచ్చిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు దొబ్బ లక్ష్మణ్, ఇంజనీర్ డిపార్టుమెంట్ శేఖర్, దొబ్బ యాదయ్య, దొబ్బ భాస్కర్, ఎండీ అఫ్జల్, అక్బర్, అజాం, గౌస్, రవి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.



అవగాహన సమావేశంలో పాల్గొన్న పాఠశాల విద్యార్థులు.



మున్సిపల్ కార్యాలయం సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 11) : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి సూచించారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు పోచారం మున్సిపల్ కార్యాలయంలో గురువారం పిహెచ్‌సి వైద్యాధికారుల ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం మరియు పాఠశాల విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ వర్షాకాలంలో అంటువ్యాధులు సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, దానికి ప్రతి ఒక్కరు ముందస్తు నివారణ తీసుకోవాలని అన్నారు. దోమలతో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, తదితర విషజ్వరాలు వస్తాయని, ఎప్పటికప్పుడు ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉండడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వేమన రెడ్డి, కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్ కురుమ, సింగిరెడ్డి సాయిరెడ్డి, బెజ్జంకి హరిప్రసాద్ రావు, సుర్వి రవీందర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు అక్రమ్ అలీ, ప్రధానోపాధ్యాయురాలు స్వరూప రాణి, వైద్యురాలు సౌమ్య, మున్సిపాలిటీ మేనేజర్ కిరణ్, ఆర్ఐ సాయి రాజ్, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.పీ గ్యాస్ వినియోగదారులకు జాగ్రత్తలు తప్పనిసరి

● శ్రీ దత్త సాయి హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ డీలర్ జి.విష్ణువర్ధన్ రెడ్డి



గ్యాస్‌ను బుక్ చేసుకునే విదానంను తెలుపుతున్న హెచ్.పీ గ్యాస్ డీలర్ జి.విష్ణువర్ధన్ రెడ్డి



సూచనలు సలహాలు వింటున్న హెచ్.పీ గ్యాస్వినియోగదారులు

దోమ, మేజర్‌న్యూస్ (జులై 11): హెచ్ పి గ్యాస్ వినియోగదారులు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని శ్రీ దత్త సాయి హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు జి.విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం నాడు మూడవరోజు దోమ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో వినియోగదారులకు ఒకచోట సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఫోను ద్వారా గ్యాస్ బుకింగ్ ఎలా చేసుకోవాలో తెలియజేస్తూ వినియోదారులు బుక్ చేసుకున్న తర్వాత పోనుకు వచ్చిన ఓటిపి ద్వారా గ్యాస్ బుడ్డిని తీసుకో వచ్చు అన్ని అవగాహన కల్పించడం జరిగింది. ఇంటింటికి తిరుగుతూ గ్యాస్ ను ఎలా పొదుపుగా వాడాలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, ఒకవేళ ఏవైనా సమస్యలు ఉంటే మా ఏజెన్సీ వారిని సంప్రదించాలని అన్నారు. అలాగే కాలం చెల్లిపోయిన ట్యూబును తీసివేసి కొత్త ట్యూబును అమర్చుకోవాలని తెలిపారు. మార్చుకోకపోతే గ్యాస్ లీకేజీలు అయిప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది. వినియోగంలో ఏ విధంగా మెలకువలు పాటించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ పి గ్యాస్ వినియోగదారులు తదితరులుగ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జనాభా పెరుగుదలపై ప్రతి ఒక్కరికి అవగాహణ అవసరం







మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 11): మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా లోని ఏఎస్ రావు నగర్ స్వాగత్ గ్రాండ్ హోటల్ లో గురువారం ప్రపంచ జనాభా దినోత్సవం-2024 వేడుకలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా ఉప్పల్ నియోజకవర్గం శాసన సభ్యులు బండారు లక్ష్మా రెడ్డి, పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డా.రవీందర్ నాయక్ లు హజరయ్యారు. ఈ సమావేశంలో డా: రవీందర్ నాయక్ మాట్లాడుతూ...జనాభా పెరుగుదలతో ఎదురవుతున్న సమస్యలు, కుటుంబ నియంత్రణ ప్రాముఖ్యత, మాతా శిశు ఆరోగ్యం, గర్భనిరోధక సాధనాల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పెరుగుతున్న జనాభా వనరులను దెబ్బతీస్తోందని , నిరుద్యోగం, పేదరికం వంటి సమస్యలు సమాజానికి పెద్ద సవాళ్లుగా మారుతున్నాయన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా: రఘునాథ స్వామి మాట్లాడుతూ...ప్రపంచ జనాభాలో పత్రికా ఆసక్తి మరియు సాధారణ అవగాహన మొత్తం బిలియన్ల కొద్దీ ప్రజల పెరుగుదలలో మాత్రమే పెరుగుతుండగా, ప్రపంచ జనాభా సంవత్సరానికి సుమారుగా ప్రతి 14 నెలలకు 100 మిలియన్లు పెరుగుతుంది అని ఆయన అన్నారు. విద్య మరియు అవగాహన గర్భనిరోధక సాధనాలకు ప్రాప్యత కుటుంబ నియంత్రణ సేవలు మహిళా సాధికారత ఆరోగ్య సంరక్షణ మెరుగుదలలు విధానాలతో ప్రజల్లో అవగాన పెరుగుతుంది అని తెలిపారు వైద్య ఆరోగ్య శాక లో ఉత్తమ డాక్టర్స్ సూపర్వైజరీ, మినిస్టరియల్ , నర్సింగ్, సిబ్బందికి మొమెంటోలు అందజేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాక ప్రోగ్రామ్ అధికారులువైద్యాధికారులు ,సూపర్వైజర్లు , ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పోచారం మున్సిపాలిటీలో 5లక్షల 67వేలకు తైబజార వేలం



తైబజార్ వేలం పాట దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 11) : పోచారం మున్సిపాలిటీ కార్యలయంలోని సమావేశం హాల్‌లో చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తైబజార్ వేలం పాటలో అన్నోజిగూడకు చెందిన కొక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ అత్యధికంగా 5లక్షల 67వేలకు వేలం పాడి తైబజార్ దక్కించుకున్నారు. తైబజార్ గడువు 9 నెలల వరకు ఉంటుందని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వేమన రెడ్డి, కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎస్‌కెఆర్ ట్రాస్టు ద్వారా ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

మర్పల్లి,మేజర్‌న్యూస్(జూలై11):మర్పల్లి మండలంలోని కల్కోడ గ్రామానికి చెందిన రాయచురి శైదాభి అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందింది.అట్టి విషయం గ్రామస్థుల ద్వారా తెలుసుకుని ఎస్ కేఆర్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి ఆమె అంత్యక్రియలకు 5 వేల రూపాయలు పంపించగా స్థానిక మాజీ సర్పంచ్ రాచన్న గ్రామస్తులతో కలిసి మృతురాలి ఇంటికి వెళ్లి ఎస్ కే ఆర్ పంపిన నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె.సంజయ్, రాములు, రషీద్, షఫీ, సంగమేష్, ఇస్మాయిల్, శివ, సజ్జద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమం

● ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు



వికారాబాద్ మేజర్‌న్యూస్ (జులై 11): వికారాబాద్ శ్రీ చైతన్య పాఠశాలలో ప్రతినెల నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ అనే అంశంపై కార్యక్రమాని పాఠశాల లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రస్తుత పరిస్థితుల్లో చెట్ల యొక్క ప్రాముఖ్యతను మొక్కలు నాటే ప్రాముఖ్యత ను ఆక్సిజన్ మానవాళికి చేసే మేలును విద్యార్థులకు వివరించారు. అంతేకాకుండా ఈ కార్యక్రమానికి ముఖ్యంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్ మరియు డైరెక్టర్ శ్రీవిద్య ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సుమారుగా 600 మొక్కలను సేకరించి నాటిన విద్యార్థులకు సహకరించిన ఉపాధ్యాయులకు పాఠశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం వెంకట్, స్టేట్ కోఆర్డినేటర్ సురేష్, జోనల్ కోఆర్డినేటర్లు వీరస్వామి, ప్రిన్సిపల్ హనుమంతరావు, డీన్ శివరాం రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడ్డ పేకాటరాయిళ్లు

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (జులై 11): మండల పరిధిలోని కోటబాసుపల్లి శివారులో పేకాట ఆడుతున్న పేకాటరాయుళ్లను కరన్ కోట్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ విఠల్ రెడ్డి కథనం ప్రకారం.. మండలంలోని కోత్లాపూర్, ఐనెల్లి గ్రామాలకు చెందిన గరంగపల్లి అంబ్రేష్, వడ్డె ఏల్లప్ప, బోయిని సునీ ల్,ఈడ్డి శ్రీనివాస్, బోయిని రమేష్, మల్లేశం యాదవ్, వెంకటేష్ గౌడ్లు గురువారం పేకాట ఆడుతున్నారు .విషయం తెలుసుకున్న పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేసి రెండు సెట్ల పేకాట ముక్కలు రూ.3500 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకోని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన లక్ష్మాపూర్ గ్రామస్తుడు మధు క్రిష్ణ

● **అటవీ శాఖ నుంచి తిరిగి దేవాలయానికి అప్పగించాలి**



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జులై 11) : లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన క్యాతం మధు కృష్ణ శ్రీరాముల గుట్ట స్థలం అటవీ శాఖ నుంచి తిరిగి దేవాలయానికి అప్పగించాలని మంత్రి శ్రీధర్ బాబును కలిసి నేతపత్రం అందజేశారు. లక్ష్మా పూర్ గ్రామ పరిధిలోని శ్రీ రాముల గుట్ట దేవాలయం స్థలం అటవీ శాఖలో ఉన్నందున తిరిగి ఆ స్థలాన్ని దేవాల యానికి అప్పగించాలని గ్రామానికి చెందిన మధు కృష్ణ మంత్రి శ్రీధర్ బాబును గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. మూడుచింతలపల్లి మండలములోని లక్ష్మాపూర్ గ్రామ పరిధిలోని శ్రీ రాములగుట్ట దేవస్థానముకు చెందిన స్థలం అటవీశాఖ ఆధీనములో ఉంది. దీనికి సంబంధించి అటవీశాఖ వారికీ గ్రామములో వున్న ప్రభుత్వ భూమిని బదలాయించి దేవస్థానికి భూమి అప్పగించడానికి రెవిన్యూ శాఖ, అటవీ శాఖ అధికారుల క్షేత్ర స్థాయి పరిశీలన పూర్తి చేశారు. కలెక్టర్ ఛైర్మెన్ గా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ఆమోదం తెలిపినప్పటికి వరుస ఎలక్షన్ కోడ్ రావడంతో ల్యాండ్ డైవర్షన్ కు సంబంధించి ఎన్ ఓసీని త్వరగా ఇచ్చేటట్లు కమిటీ ఛైర్మెన్ (కలెక్టర్ )కు ఆదేశాలు జారీ చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబుని కలిసి మధు కృష్ణ కోరాడు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ కు ఫోన్ చేసి త్వరగా ఎన్ ఓసీ ఇచ్చేవిధముగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో మధు కృష్ణ శ్రీధర్ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# రూ.32 కోట్లతో మేడ్చల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి : ఎంపీ ఈటెల రాజేందర్

● **రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్ పనులను పరిశీలించిన ఎంపీ** ● **మోడీ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో రైల్వేస్టేషన్ల అభివృద్ధి**



మేడ్చల్, మేజర్ న్యూస్ (జులై 11) :రూ.32 కోట్లతో మేడ్చల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మేడ్చల్ రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్ పనులను పరిశీలించిన ఆయన రైల్వే ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కంటే ముందు ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా రైల్వే అభివృద్ధి జరగలేదన్నారు. మోడీ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో రూ.2 వేల కోట్లతో రైల్వేస్టేషన్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని సికింద్రాబాద్, కాచిగూడ, చర్లపల్లి రైల్వే స్టేషన్లలో విమానాశ్రయాలు తలపించే విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. మేడ్చల్ రైల్వేస్టేషన్లో రూ.32 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని గౌడవెల్లి, గుండ్లపోచంపల్లి, బొల్లారం, అల్వాల్ రైల్వే స్టేషన్లను అత్యంత ఆధునాతనమైన హంగులతో తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. ఎంఎంటీఎస్ మెట్రో రైల్ మాదిరిగా



అన్ని రైల్వే స్టేషన్లను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారని ఇందులో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని అన్ని రైల్వేస్టేషన్ల పరిధిలో ఉన్న రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్నామని తెలిపారు. అతి తొందరలో వీటన్నింటి పరిష్కారం చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే సీజీఎం జీఎస్ ఏకే సింగ్, సీనియర్ డిఈఎన్ కో ఆర్డినేషన్ ఏ.ముత్యాల నాయుడు, అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ ఏ.గోవిందరావు, మేడ్చల్ రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు విక్రం రెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులకు అందని గృహ జ్యోతి

● **డాటా నమోదులో లోపాలు**
● **ఎడిట్ ఆప్షన్ లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్న అర్హులు**




మేడ్చల్, మేజర్ న్యూస్ (జులై 11) :కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీల్లో ఒకటైన గృహ జ్యోతి పథకం అర్హులందరికీ అందుతుందా లేదా అనే అయోమయంలో లబ్ధిదారులు కొట్టుమిట్టాడుతున్నారు. గృహజ్యోతి పథకం లబ్ధిదారుల డేటా ఎంట్రీ చేసే సందర్భంలో ఆపరేటర్లు చేసిన తప్పిదాలు అర్హుల పాలిట శాపంగా మారాయి. ప్రభుత్వం ప్రకటించిన మేరకు అన్ని అర్హతలున్నా 200 యూనిట్లలోపు విద్యుత్ ను ఉచితంగా పొందే అవకాశం చాలామంది కోల్పోయారు. మండలంలోని కొన్ని గ్రామాలలో గత ఏడాది డిసెంబరు 8 నుంచి ఈ ఏడాది జనవరి 6 వరకు ప్రజా పాలన సభలు నిర్వహించిన ప్రభుత్వం అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించింది. దరఖాస్తుల్లో పథకాల లబ్ది కోసం టిక్ పెడితే చాలు అని చెప్పడంతో దరఖాస్తుదారులు వివిధ పథకాల పేర్లతో కేటాయించిన బాక్స్ లలో టిక్ పెట్టారు. డేటా నమోదులో పొరపాట్లు జరగడంతో గృహలక్ష్మి పథకానికి నాట్ అప్లయిడ్ అని ఎంట్రీ చేయడంతోనే అట్టి దరఖాస్తుదారులందరికీ ఇప్పటి వరకు గృహలక్ష్మి పథకం అందడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ పథకాలకు సంబంధించి లబ్ధిదారు వివరాలు నమోదు చేసే వెబ్ సైట్ లో ఎడిట్ అప్షన్ లేకపోవడంతో పొరపాట్లను సరిదిద్దే అవకాశం లేకుండా పోయింది. ఓ వైపు ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరిస్తుండగానే అధికార యంత్రాంగం ప్రత్యేక వెబ్ సైట్ ప్రారంభించి వేగంగా డేటా ఎంట్రీ చేయాలని ఆదేశించడంతో ఆపరేటర్లు పొరపాట్లు చేశారు. దీంతో చాలామందికి గృహజ్యోతి పథకం వర్తించడం లేదు. మండల పరిషత్ కార్యాలయంలో కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించారు. సిబ్బంది ఎడిట్ ఆప్షన్ లేదని చెప్పడంతో అర్హులు నిరాశ చెందుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం శ్రద్ధ చూపి అర్హులైన వారందరికీ గృహజ్యోతి పథకం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



Dear Consumer,
Download the updated TGSPDCL citizen mobile app available on Play store/App store to avail various services such as online payment of electricity bills, registering grievances, new service registration, mutation, line shifting, to get latest updates & many more.
While making online payments on the TGSPDCL app, you can use your existing UPI IDs of GPay, Paytm, PhonePe etc., at payment stage.
Android: rml.fm/3HsRAa
iOS: rml.fm/WHsRAa
-TGSPDCL

Saturday • 13:07

Electricity bill is generated for USC No.101529299(0516 00100),GADDAM R. Please pay the bill amount (inclusive of arrears, if any) of Rs.345 by 19-07-2024.-TGSPDCL

13:07

# నేడు కందుకూరు మండలానికి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రాక



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 11): మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి విచ్చేస్తున్నట్లు ఎంపీడీవో సరిత గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం కందుకూరు మండలంలోని నేదునూరులో అంగన్వాడి భవనం, మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వనమహోత్సవములో మొక్కలు నాటడం, కొత్తూరులో నూతన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభిస్తారని ఎంపీడీవో పేర్కొన్నారు. కార్యక్రమాన్ని అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కెజిబివి విద్యార్థినీలతో ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ



ప్రభుత్వాసుపత్రి వద్ద ర్యాలీని ప్రారంభిస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మోహన్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 11): ప్రపంచ జనాభా జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని మాడ్గుల మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు డాక్టర్ మోహన్ ఆధ్వర్యంలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ విద్యార్థినీలతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా జనాభా పెరుగుదల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ వైద్య సిబ్బంది, విద్యార్థినీలు నినాదాలు గావిస్తూ స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుండి ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇఓ దయాకర్, పిహెచ్ఎన్ అలివేలుమంగమ్మ, ల్యాబ్ టెక్నిషియన్ మనోహర్‌రెడ్డి, కస్తూర్బాగాంధీ ప్రత్యేక అధికారిణీ రేఖ, ఏఎన్ఎమ్‌లు సంధ్య, జంగమ్మ, రాములమ్మ, అనసూయ, ఆశా కార్యకర్తలు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## కేటగిరి – 8 విద్యుత్ కనెక్షన్‌తో

# మోత మోగుతున్న విద్యుత్ బిల్లులు

● **పరిష్కరించాలని ఛైర్మెన్‌ను కలిసిన వట్టినాగులపల్లి వాసులు**




వినతిపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 11) : గండిపేట్ మండల పరిధిలో విద్యుత్ అధికారులు విధించే బిల్లులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వట్టినాగులపల్లి నాయకుల గణేష్‌సింగ్, మేకల లక్ష్మారెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం విద్యుత్ బిల్లుల విషయంపై టీజీఎస్‌పీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మెన్‌ను కలిసి సమస్యను వివరించారు. ఈ మేరకు వినతిపత్రాన్ని అందించి విద్యుత్ బిల్లుల్లో ఎదురవుతున్న సమస్యలు, అధికారులు వేస్తున్న బిల్లుల తీరును వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతన కనెక్షన్ కావాలని కమర్షియల్, డొమెస్టిక్ మీటర్‌కు దరఖాస్తు చేసుకుంటే కేటగిరి –1 కాకుండా కేటగిరి – 8 నుంచి బిల్లులు వేస్తున్నారని ఆవేదన చెందారు. దీంతో బిల్లులు మోత మోగిపోతున్నాయన్నారు. తమ ఇళ్లు డొమెస్టిక్ అయినప్పటికీ ఎందుకు కేటగిరి – 8 కనెక్షన్‌లు కేటాయించి బిల్లులు అధికంగా వేస్తున్నారని ప్రశ్నించారు. ప్యానల్ బోర్డుతో విద్యుత్ కనెక్షన్ ఇచ్చి అధిక బిల్లుల భారం నుంచి కాపాడాలని కోరాలని కోరారు. లేని యెడల న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణయాదవ్, రాఘవేంద్రచారి, సంతోష్, మహేష్ యాదవ్, సుధీర్‌సింగ్, మహేష్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# బుద్లాపూర్‌లో ఉపాధ్యాయులకు ఘనంగా బదిలీ వీడ్కోలు



దోమ, మేజర్‌న్యూస్ (జులై 11)ః దోమ మండల పరిధిలో ని బుద్లాపూర్ పాఠశాలలో ఉపాధ్యాయుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. బుద్లాపూర్ పాఠశాలలో బద్రియానాయక్ (ఎల్ ఎఫ్ ఎల్ ) ప్రధానోపాధ్యాయులు సుమారు 12 సంరాలువిధులను నిర్వహించి బదిలీపై వెళ్లారు. వాణి మేడం 9 సంవత్సరాలు, సంగీత మేడం 11 సంవత్సరాలు విధులు నిర్వహించి బదిలీపై వెళ్లారు. వారికి గురువారం బుద్లాపూర్ స్కూల్ లో పాఠశాల ఉపాధ్యాయుల బృందం గ్రామ ప్రజలు, విద్యార్థులు వీడ్కోలు పలికారు. ప్రధానోపాధ్యాయులు బద్రియానాయక్ ,వాణి మేడం,సంగీత మేడం ముగ్గురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ చాలా సుదీర్ఘకాలం ఈ పాఠశాలలో మేము మాసేవలను విద్యార్థులకు అందించడం జరిగింది. మేము చదువు నేర్పిన విద్యార్థులు ఇప్పుడు ఉన్నత స్థాయిలో ఉన్నారు. మేము ఈ పాఠశాల నుండి బదిలీ పై వెళ్తున్నందుకు చాలా బాధగా ఉందిఅని వారు కన్నీళ్లు పెడుతూ చాలా బాధపడ్డారు. ఈ సమావేశానికి ముఖ్యదిథిగా కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లాల్యనాయక్ హాజరై వారు మాట్లడుతూ ఉపాధ్యాయులకు బదిలీలు సహజం అని మనం ఏస్కూల్ పనిచేసిన విద్యార్థులకు మార్గదర్శనీగా ఉండాలని విద్యార్థులకు న్యాయం చేయడంలో ఎక్కడ వినకడుగు వేయరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులబృందం గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జులై 11) : తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ బీసీ కార్పొరేషన్ చైర్మన్ గా గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి శామీర్‌పేట మండలం తూముకుంట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు. ప్రమాణ స్వీకార మహోత్సవం అనంతరం రాంచందర్ యాదవ్ నూతి శ్రీకాంత్ గౌడ్ ను కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ లో కొనసాగుతున్న రాష్ట్రస్థాయి విద్యార్థుల ఎంపిక పోటీలు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జులై 11) : తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్లో రాష్ట్రస్థాయి నాలుగవ తరగతి విద్యార్థుల ఎంపిక పోటీలు కొనసాగుతున్నాయి. శామీర్‌పేట మండలం తూముకుంట పరిధిలోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్లో వివిధ జిల్లాలలో ని విద్యార్థులకు ఎంపిక క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతి భ కనబరిచిన విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలు స్పోర్ట్స్ స్కూల్ లలో నాలుగో తరగతి లో చేరుతారని నిర్వాహకులు చెప్పారు. గురువారం యా దాద్రి భువనగిరి, జనగామ, మేడ్చల్, హైదరాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాలకు చెందిన బాల, బాలికలు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో స్పోర్ట్స్ స్కూల్ ఓఎస్ డి, వివిధ జిల్లాల పీడీలు, పీఈటీలు, కోచులు పాల్గొన్నారు.

## పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డికి సన్మానం



పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్
గురునాథ్‌రెడ్డిని సన్మానించిన ప్రజాప్రతినిధులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 11): తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డిని ప్రజాప్రతినిధులు సన్మానించారు. గురువారం కొడంగల్‌లో తాజా మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్ ఆధ్వర్యంలో పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త, మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు సయ్యద్ అంజద్, చిన్న, టి.సాయిలు, పీఏసీఎస్ డైరెక్టర్ సి.వినోద్‌కుమార్ శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆల్ ఇండియా మౌంటెనీరింగ్ కోర్సుకు ఎంపికైన ఏయూ ఎన్‌సీసీ క్యాడెట్లు




ఘట్కేసర్ మేజర్ న్యూస్(జూలై, 11):ఆల్ ఇండియా మౌంటెనీరింగ్ కోర్సుకు అనురాగ్ యూనివర్సిటీ ఎన్ సీసీ యూనిట్ ఇద్దరు క్యాండెట్లు బీటెక్ సీఎస్ఈ మూడవ సంవత్సరం విద్యార్థులు సాయి అభివర్ధన్, లొట్టిపల్లి కళ్యాణి డెటా సైన్స్ ఎన్ఐఎం- నెహ్రూ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ లో జులై 13 వరకు ఆల్ ఇండియా మౌంటెనీరింగ్ కోర్సు కు ఎంపిక య్యారు. జులై 24న ఉత్తరకాశీలో జరుగనున్న మౌంటెనీరింగ్ కోర్సులో పాల్గొంటారు. ఎంపికైన సాయి అభివర్ధన్, కళ్యాణిలను డీన్లు విజయ్కుమా ర్, విష్ణుమూర్తి, మెకానికల్ హెచ్ఓడీ చలపతి, ఎన్సీసీ సీటీఓ డాక్టర్ సి. మల్లేష్ అభినందించారు.

## మెడికల్ కళాశాల నిర్మాణ స్థల పరిశీలన

- సర్వే నెం.19లో భూమిని పరిశీలించిన ఆర్డీవో, తహసీల్దార్



సర్వే నెం.19లో భూమిని పరిశీలిస్తున్న
ఆర్డీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ బి.విజయ్‌కుమార్

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 11):
కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి (ఎరన్‌పల్లి) శివారులో గల సర్వే నెం.19లో మెడికల్, పశువైద్య కళాశాలల నిర్మాణానికి కేటాయించిన భూమిని తాండూర్ ఆర్డీవో శ్రీనివాసరావు, కొడంగల్ తహసీల్దార్ బి.విజయ్‌కుమార్ పరిశీలించారు. గురువారం సర్వే నెం.19లో గల భూమిని రెవెన్యూ సిబ్బందితో కలిసి వారు పరిశీలించారు. మెడికల్, పశువైద్య కళాశాలల ఏర్పాటుకు భూమిని అప్పగించిన అసైన్డ్ రైతులకు ఎకరాకు రూ.10 లక్షలు, ఇంటికో ఉద్యోగం, వంద గజాల ఇంటి స్థలం ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఆదేశానుసారం త్వరలోనే కళాశాలల నిర్మాణానికి చర్యలు తీసుకోనున్నట్లు ఆర్డీవో శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ఐ శృతి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 11)ః 11కేవి బుద్దా నగర్ ఫీడర్ 33/11కేవి పీఅండ్ ఎస్ఎస్ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు,మరమత్తుల కారణంగా శుక్రవారం ఉదయం 10.30గంటల నుంచి మధ్నాహ్నాం 12.00 గంటలవరకు పీఅండ్ కాలనీ,బుద్దానగర్,మల్లికార్జున నగర్ ఏరియాలో విధ్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు విధ్యుత్ అధికారి హరినాధ్ తెలిపారు.

## రైతులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు

- డిడిలు చెల్లించిన రైతులకు నూతన ట్రాన్స్‌ఫార్మర్‌లు
- విద్యుత్ శాఖ ఏడీఈ నవీన్‌కుమార్



కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 11): రైతులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్ శాఖ కొడంగల్ ఏడీఈ నవీన్‌కుమార్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని కస్తూర్‌పల్లి గ్రామంలో రైతు పొలంలో బిగించిన నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పొలాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ల కోసం 1344 మంది రైతులు దరఖాస్తులు చేసుకోగా 625 మంది డిడిలు చెల్లించడం జరిగిందని తెలిపారు. యుద్ధప్రతిపాదికన రెండు రోజుల్లోనే 100 నూతన ట్రాన్స్‌ఫార్మర్‌లను రైతులకు అందించడం జరిగిందన్నారు. డిడిలు చెల్లించని రైతులు డిడిలు చెల్లిస్తే వారికి కూడా నూతన ట్రాన్స్‌ఫార్మర్‌లను అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు, గృహ వినియోగదారులు విద్యుత్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నేడు తాండూరుకు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి రాక



తాండూరు మేజర్ న్యూస్ (జూలై 11)ః తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నేడు శుక్రవారం నాడు తాండూరు రానున్నారు గత చాలా రోజుల నుండి పైలెట్ రోహిత్ రెడ్డి తాండూరు కు రాకపోవడంతో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణుల్లో అయోమయం .. ఆందోళన నెలకొని ఉంది. ఎట్టకేలకు పైలెట్ రోహిత్ రెడ్డి రాక ఫిక్స్ కావడంతో ఆ పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల క్రితం పదవీ కాలం ముగిసిన జెడ్‌పిటిసిలు ఎంపీపీలు ఎంపీటీసీ లను తాజా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సన్మానించనున్నారు. నేడు పైలెట్ రోహిత్ రెడ్డి ఉదయం తమ నివాసానికి చేరుకొని పార్టీశ్రేణులకు అందుబాటులో ఉండను న్నారు. సన్మాన కార్యక్రమం కు పార్టీశ్రేణులు హాజరు కావాలని ఆ పార్టీ సీనియర్ నేతలు పేర్కొన్నారు.

## కేజ్ వీల్స్‌తో రోడ్లు నాశనం

- సత్తెనాస్ అయితున్న్ రోడ్లు
- రోడ్లను కాపాడుకునే బాధ్యత గ్రామస్తులదే...



మేడ్చల్, మేజర్ న్యూస్ (జులై 11):
కోట్లు వెచ్చించి ప్రభుత్వం వేస్తున్న తారు రోడ్లను కొందరు స్వార్థం కొరకు నాశనం చేస్తున్నారు. తారురోడ్లపై కేజ్ వీల్స్ అమర్చిన ట్రాక్టర్లు తిప్పొద్దని చేస్తున్న హెచ్చరికలు వీరి చెవికి ఎక్కడం లేదు. తమ స్వార్థం కొరకు డబ్బులే ముఖ్యంగా చేస్తున్న వీరి పనుల కారణంగా దీర్ఘకాలం మన్నాల్సిన రోడ్లు అనతి కాలంలోనే చెడి పోతున్నాయి.సత్తెనాస్ అయితున్న రోడ్లు :మేడ్చల్ మండలంలోని సుమారు అన్ని గ్రామాలలో గత ప్రభుత్వలు వేసిన బీటీ రోడ్లను అద్దంలా తయారు చేస్తే కొందరు స్వర్ధపరులు తమ ట్రాక్టర్లకు కేజ్ వీల్స్ ను అమర్చి దున్నేస్తున్నారు. కోట్ల రూపాయలు వ్యయం చేసి వేస్తున్న బీటీ రోడ్లను కాపాడుకునే బాధ్యత ఆయా గ్రామాల ప్రజలపై ఉంటుంది. కేజ్ వీల్స్ అమర్చిన ట్రాక్టర్లు బీటీ రోడ్లపై తిరిగితే పోలీసులకు పిర్యాదు చేయాలి

# ఓంకారేశ్వరాలయ ధర్మకర్తగా పప్పు వెంకట శివ కుమార్ కాశ్యపన్



- దేవాలయ అభివృద్ధికి కృషి
- గ్రామస్తులందరూ సహకరించాలి
- మాజీ ప్రజా ప్రతినిధులకు అభినందనలు

యాచారం మేజర్ న్యూస్( జులై 11): యాచారం మండల పరిధిలోని నందివనపర్తి ఓంకారేశ్వర దేవాలయ అనువంశ ధర్మకర్తగా (ట్రస్ట్ చైర్మన్) పప్పు వెంకట శివకుమార్ కాశ్యపన్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ప్రణీత్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దేవరశెట్టి ప్రవీణ్ పేర్కొన్నారు. గురువారం నందివనపర్తి ఓంకారేశ్వరాలయంలో నూతనంగా ఆలయ అనువంశిక ధర్మకర్తగా నియమింపబడ్డ శివకుమార్ కుటుంబ సభ్యులను గ్రామస్తులు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు సన్మానిస్తూ బాధ్యతలు అప్పజెప్పారు. సంబంధిత శాఖ అధికారులు ప్రమాణ స్వీకారం చేయిస్తూ విధులు బాధ్యతలపై అవగాహన కల్పించారు. 110 సంవత్సరాల చరిత్ర గల ఆలయంను 2018లో పునర్నించి ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని మరింత అభివృద్ధికి ప్రభుత్వం సాయం సహకారం అందించనుందని గ్రామస్తుల సహకారంతో పూర్వ వైభవం తీసుకురావాల్సిందిగా అధికారులు కోరారు. ఆలయానికి 1450 ఎకరాల భూమి ఉందని భవిష్యత్తులో ఆలయానికి నిధులు సమకూరుతాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. నంది వనపర్తి గ్రామం ఆలయాలకు నిలయమని ఆలయాల అభివృద్ధికి గ్రామస్తుల ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలతోనే మెరుగైన అభివృద్ధి జరుగుతుందని గ్రామస్తులను స్థానిక ప్రజాప్రతినిధులను కొనియాడారు. అనంతరం శివకుమార్ మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి ఆలయానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించారని, భవిష్యత్తులో అసంపూర్తిగా ఉన్న ఆలయాన్ని సంపూర్తి చేయడానికి ఆయన హామీ ఇచ్చారని వారి సేవలు ఎల్లవేళలా మర్చిపోలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరుకుండ్ల యాదయ్య, మాజీ సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్, మంచి కంటి చంద్రశేఖర్ గుప్తా, వన్నవాడ ప్రేమలత జాపాల్ నరసింహ, నాగభట్ల పవన్ కుమార్ శర్మ, రుద్రమ, గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 11)వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం పొంచి ఉందని వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి అన్నారు. గురువారం సీజనల్ వ్యాధులపైజల్ పల్లి మున్సిపల్ కార్యాలయములో కమిషనర్ అధ్యక్షతన మున్సిపల్ శాఖ,ఆరోగ్య శాఖ అధికారులతో సీజనల్ వ్యాధులు డెంగ్యూ,మలేరియా లాంటి వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం పొంచి ఉందని, దోమలు పెరగకుండా టెమిఫాస్ స్ప్రే ఎప్పటికప్పుడు స్ప్రే చేయుటకు అన్నీ వార్డులలో నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ. జపానీస్ ఎన్సపాలిటీస్ వ్యాధి ప్రభలకుండా జపనీస్ ఎన్సఫలిటీ వ్యాక్సిన్ ఏఎన్ఎంల ద్వారా 1నుండి 15 సంవత్సరముల వరకు వయసు ఉన్న పిల్లలకు తప్పనిసరిగా ఇప్పించాలని ఏఎన్ఎంలకు సూచించారు. డేనీగ్యూ ఇతర వ్యాధులను ఏఎన్ఎం యొక్క పరిధిలో గుర్తించినట్లయితే తక్షణమే మున్సిపల్ కమిషనర్ కు లేదా మెడికల్ ఆఫీసర్ కి తెలియచేసి,తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్



ఈశరత్ ఆయేషా తనవీర్,మెడికల్ ఆఫీసర్ జి బాలామణి,సిహెచ్ఓ, ఏఎన్ఎంఎస్, వార్డ్ ఆఫీసర్లు, ఆశా వర్కర్లు,సానిటేషన్ సిబ్బంది,బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

# ప్రజలకు వైద్య సేవలందించేందుకు టిమ్స్ త్వరతగతిన పూర్తిచేయాలి

▶▶ ఆల్వాల్, బొల్లారం టిమ్స్ నిర్మాణ పనులను పరిశీలించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ ▶▶ సెప్టెంబర్ 2025వరకు అన్ని హంగులతో ఆసుపత్రి సిద్ధం



ఆల్వాల్, బొల్లారం, మేజర్ న్యూస్ : ఆల్వాల్ బొల్లారం లో నూతనం గా నిర్మాణం చేస్తున్న తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సస్ (టిమ్స్) ఆసుపత్రిని నిన్న బుధవారం కంటోన్ మెంట్ ఎమ్ ఎల్ ఏ., గణేష్, నిర్మాణ ఇంజనీర్స్, కాంట్రాక్టర్, అధికారులతో కలసి పరిషిలిన్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి ప్రజల ఆరోగ్య అవసరాలకోసం నూతనంగా నిర్మాణం చేస్తున్న టిమ్స్ ఆసుపత్రి



నిర్మాణం చెయ్యడం జరుగుతుందని, దీనిని ఎక్కడా నాన్యాతలో లోపాలు లేకుండా అనుకున్న సమయానికి అందించి ప్రజల ఆరోగ్య అవసరాలు తీర్చేందుకు అన్ని వసతులతో ప్రజలకు అందుంచాలని అన్నారు. పనులు ఏ విధంగా జరుగుతున్నాయి, ఏ దశలో ఉన్నాయి, కాంట్రాక్టర్స్ కు చెల్లింపులు జరుగుతున్నాయా లేదా, ఒప్పందం ప్రకారం ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందా? లేదా? అనే విషయాలను ఆర్ బి అధికారులు, ఇంజనీర్లు కాంట్రాక్టర్ తోకలసి సమీక్షించడం జరుగిందని వివరించారు. నిర్మాణం విషయం లో జాప్యం జరుగకుండా ముఖ్యమంత్రి గారి తో చర్చించి కాంట్రాక్టర్ కు సహకార్వామని,అనుకున్న ప్రకారం సెప్టెంబర్ 2025, నాటికి పూర్తి స్థాయి ఏర్పాట్లతో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్, తదితరులు పాల్గొన్నారు.

# రోగి స్పృహలో ఉండగానే బ్రెయిన్ సర్జరీ చేసిన నాంపల్లిలోని కేర్ ఆసుపత్రి డాక్టర్లు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లిలోని కేర్ ఆసుపత్రిలో సీనియర్ కన్సల్టెంట్–న్యూరో సర్జరీ డా. కె. వంశీకృష్ణ నిపుణుల ఆధ్వర్యంలో ఓ 68ఏళ్ళ మహిళాకు పేషంట్‌కు మత్తు మందు ఇవ్వకుండానే బ్రెయిన్ సర్జరీ చే సి సరికొత్త రికార్డును సృష్టించారు. ఈ సందర్భంగా డా. వంశీ కృష్ణ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న ఆ మహిళా కేర్ ఆసుపత్రిలో చేరిందని,రోగి మెదడులోని కణితిని తొలగించి,ఆపరేషన్‌ను విజయవంతం చేసినట్లు ఆయన చెప్పారు. ఆపరేషన్‌ను నిర్వహించిన వారిలో డా. అరుణ్‌రెడ్డి,డా. భవాని ప్రసాద్,డా. ఇర్ఫాన్ అహ్మద్ బృందం రంగంలోకి దిగి రోగిని మెలకువగా ఉంచి,సర్జరీ చేయడం జరిగిందన్నారు. తమ ఆసుపత్రిలో అత్యాధునీకమైన సాంకేతిక పరిజ్ఞానంలో పెట్టుబడులు పెట్టడంద్వారా,నిరంతర అభ్యాసన,పరిశోధనలను తాము ప్రోత్సహిస్తున్నామన్నారు. తమ రోగులకు ఉత్తమ ఫలితాలను అందించడానికి తమ వైద్య బృందం నిరంతరం ముందుంటుందన్నారు.

# మహేష్ కుటుంబానికి స్నేహితులు ఆర్థిక సహాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 11) : మండల పరిదిలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి కల్వకోలు మహేష్ అనారోగ్యంతో బాదపడుతూ ఈ నెల 7వ తారీకున మృతి చెందడం జరిగింది. మహేష్ మృతి విషయం తెలుసుకున్న తోటి 10వ తరగతి విద్యార్థులు బుదవారం మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి మహేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు ఘనంగా నివాళులు అర్పించారు. తమ స్నేహితుని కుటుంబానికి అండగా ఉంటామని హామి ఇస్తు పూర్వ విద్యార్థుల తమ వంతు సహకారంగా 31వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు, మహేష్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించిన మండల కాంగ్రెస్ అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 11) : మండల పరిదిలోని పడకల్ గ్రామానికి చెందిన బండగల్ల రవి అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. రవి ఆరోగ్య విషయం తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి హాస్పిటల్ వద్దకు వెళ్లి రవి ఆరోగ్యానికి పరిశీలించి రవి కుటుంబానికి ధైర్యం చెప్పి తక్షణ సాయంగా 10వేల రూపాయలు రవి కుటుంబానికి అందజేశారు. అదేవిధంగా పడకల్ గ్రామ నాయకులు జల్లెల శ్రీశైలం 5వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ, సీనియర్ నాయకులు జోగు రమేష్, బురిగల నరసింహ, జోగు విజయ్, బండగల రామస్వామి, శివ, స్థూల తిరుపతయ్య, మహేష్ , నరేష్ , గ్రామ నాయకులు, గ్రామ యువ నాయకులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## యాచారం సబ్ ఇన్స్‌పెక్టర్ వెంకట్ నారాయణ కీసరకు బదిలీ

### పోలీసు అధికారులు శాలువాతో ఘనంగా సన్మానం

యాచారం మేజర్ న్యూస్ (జులై 11): యాచారం సబ్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ విధులు నిర్వర్తిస్తున్న బదిలీపై కీసరకు బదిలీ అయ్యారు. గురువారం యాచారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సీఐ శివశంకర్, ఎస్ఐ గోపాల్ నాయక్, సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం వెంకటనారాయణ మాట్లాడుతూ... యాచారం పోలీస్ స్టేషన్ లో సుమారు 2 సం. 6 నెలలు విధులు నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ప్రజల ప్రేమ అభిమానాలను పొందడం గర్వంగా ఉందన్నారు. యాచారం మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు విలేకరులకు ఆయన అభినందనలు తెలియజేశారు రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శుక్ర నాయక్, హెడ్ కానిస్టేబుల్ కందుకూరి శివ, రైటర్ మురళి, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ భీమ్ యాదవ్, గుండ్లపల్లి మురళి, జోగ అంజయ్య, చింతుళ్ల సాయిలు, చిన్నోల్ల మల్లేష్, గంగారం శ్రీశైలం, గోల్కొండ ప్రవీణ్, మంద లింగం, తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్

రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. డివిజన్ పరిధిలోని ఎస్పీఆర్‌హిల్స్‌లో నిర్మామాణమవుతున్న రిజర్వాయర్ పనులను జలమండలి శాఖ అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి పరిశీలించారు. ఈ మేరకు నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న వాటర్‌వర్క్స్ మేనజర్ రాజేందర్, ఎస్పీఆర్‌హిల్స్ పరిసర బస్తీల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సీఎన్.రెడ్డి గురువారం రిజర్వాయర్ నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యత అలాగే ఎంత కాలంలో పనులు పూర్తి అవుతాయన్న విషయాలపై వాకబు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల నీటి కష్టాలు తీర్చాలన్న సంకల్పముతో రిజర్వాయర్ నిర్మాణ విషయంతో కొన్ని రోజుల క్రితం ఆ శాఖ ఎండీ అశోక్ రెడ్డిని కలిసి త్వరగా పూర్తి చేయాలని కోరడం జరిగింది. వారు ఇచ్చిన హామీ మేరకు పనులు వేఘంగా సాగుతున్నాయి రెండు మాసాల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకవచ్చే విధంగా కార్యచరణ రూపొందించి ఆ దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.